చంచల్‌గూడ సెంట్రల్ జైల్లో

రాజకీయ ఖైదీల నిరాహార దీక్ష

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేసిన ప్రొఫెసర్ గుంటి రవి

సిటీబ్యూరో, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ): చంచల్‌గూడ సెంట్రల్ జైల్లో అరాచకాలు ఆపి, రాజకీయ ఖైదీలకు న్యాయం చేయాలని సీడీఆర్‌ఓ కన్వీనర్, ప్రొఫెసర్ గుంటి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చంచల్‌గూడ జైల్లో ఉన్న రాజకీయ ఖైదీలు అమితాబ్ బాగ్చీ, గంగాధర రావు, రాజ్ కుమార్ తదితరులు నిరాహార దీక్ష చేస్తున్నారని ఆయన తెలిపారు. వారందరినీ జైల్లోని నర్మదా బ్యారక్‌లో ఏకాంత నిర్బంధంలో ఉంచారని, రోజంతా బయటకు రానివ్వడం లేదని ఆరోపించారు. కనీసం పగటి పూట కూడా బయటకు అనుమతించకుండా చీకటి గదుల్లో నిర్బంధిస్తున్నారని, దీనిని వ్యతిరేకిస్తూ జైల్లో మంగళవారం ఇతర ఖైదీలతో కలిసి వారు నిరాహార దీక్ష ప్రారంభించారని తెలిపారు. సుప్రీంకోర్టు వివిధ తీర్పుల ద్వారా ఒంటరి నిర్బంధాన్ని నిషేధించిందన్నారు. జైలు అధికారులు ఈ దౌర్జన్యాన్ని వెంటనే ఆపాలని, ఖైదీల హక్కులను గౌరవించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

నాలాలో కుళ్లిపోయిన మృతదేహం

ఖైరతాబాద్, ఆగస్టు 27: నాలాలో ఓ మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కొట్టుకు వచ్చింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న నాలాలో ఓ మృతదేహాన్ని స్థానికులు చూసి, పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించగా.. పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాలా గోడ పగిలిపోయింది. ఆ వరదలో మృతదేహం కొట్టుకువచ్చినట్లు భావిస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సైబర్ నేరగాళ్లకు చిక్కి పోగొట్టుకున్న డబ్బులు తిరిగి ఇప్పించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతున్న బాధితుడు

నేరగాళ్లు దోచుకున్నారు..

పోలీసులు తిరిగి ఇప్పించారు

నేరేడ్‌మెట్, ఆగస్టు 27: సైబర్ నేరగాళ్ల వలకు చిక్కిన ఓ బాధితుడు పోగొట్టుకున్న నగదును పోలీసులు తిరిగి ఇప్పించారు. ఈ ఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గీతా నగర్ నివాసి అభిషేక్ మూడు నెలల కిందట సైబర్ నేరగాళ్లు పంపిన లింకులో తన వివరాలు నమోదు చేశాడు. టాస్క్ పూర్తి చేస్తే డబ్బులు వస్తాయని నేరగాళ్లు నమ్మించడంతో ఆశ పడ్డాడు. ముందుగా తన ఖాతా నుంచి దశల వారీగా డబ్బులు పంపించాడు. రూ.1,26,752 నగదు పంపించి.. మోసపోయానని తెలుసుకొని నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం 1930లో అతడి వివరాలు నమోదు చేయించి.. నిందితుల బ్యాంక్ ఖాతాలను నిలిపి వేయించారు. ఆ తర్వాత పోలీసులు అన్ని ప్రయత్నాలు చేసి.. బాధితుడు పోగొట్టుకున్న డబ్బును తిరిగి రికవరీ చేసి.. మంగళవారం నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ అందజేశారు. పోగొట్టుకున్న డబ్బును తిరిగి రికవరీ చేసి ఇప్పించిన ఇన్‌స్పెక్టర్‌కు, ఇతర పోలీసు సిబ్బందికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపి.. సంతోషం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. డబ్బులు పోగొట్టుకున్న బాధితుడు సకాలంలో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వాటిని తిరిగి రికవరీ చేయగలిగామన్నారు. బాధితులు సైబర్ నేరాల్లో డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే ఆలస్యం చేయకుండా 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోయిన డబ్బు తిరిగి బాధితులకు అందేలా కృషి చేస్తామన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి లింకులు నొక్కి మోసాలకు గురికావొద్దని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌స్పెక్టర్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

బైక్‌ను ఢీ కొట్టిన కారు

తండ్రి మృతి, కూతురికి తీవ్ర గాయాలు

మేడ్చల్, ఆగస్టు 27: కారు ఢీకొని ఒకరు మృతి చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సోమవారం రాత్రి మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. శామీర్‌పేట మండలం మురహరిపల్లిలో నివాసముండే బీహార్‌కు చెందిన పంకజ్‌రామ్ తన కూతురు పూజాకుమారితో కలిసి సోమవారం రాత్రి బైక్‌పై వెళ్తున్నాడు. గజ్వేల్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వస్తూ.. యాడారాం చౌరస్తా వద్ద యూ టర్న్ తీసుకున్నాడు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న కారు వేగంగా వచ్చి, బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో పంకజ్ అక్కడికక్కడే మృతి చెందగా.. అతడి కుమార్తెకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ పూజాకుమారిని దవాఖానకు తరలించారు. కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కానిస్టేబుళ్ల సస్పెన్షన్

స్పా సెంటర్‌లో కామవాంఛ తీర్చుకున్న ముగ్గురు కానిస్టేబుళ్లు, ఓ హోంగార్డు

నెలవారీ మామూళ్లతో పాటు ఆ సుఖం రుచి మరిగిన వైనం

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

వెంగళరావునగర్, ఆగస్టు 27: వ్యభిచార గృహానికి వెళ్లిన కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు పడింది. రక్షకభటుల రాస లీలలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సీరియస్ అయ్యారు. మధురానగర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు నామోదర్, నాగరాజు, సతీశ్‌ను సస్పెండ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక హోంగార్డు రాజును పోలీసు శాఖకు చెందిన మోటార్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసుకు తిరిగి పంపారు. 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో ఈ నెల 26న ప్రచురించిన ''వ్యభిచార గృహాలనూ వదలట్లే'' అనే శీర్షికనపై సీపీ స్పందించారు. స్పా సెంటర్ నుంచి లంచాలు వసూలు చేయడమే కాకుండా.. అక్కడుండే యువతులతో ఆ సుఖం రుచి మరిగిన కానిస్టేబుళ్ల బాగోతాన్ని నమస్తే తెలంగాణ వెలుగులోకి తేవడంతో నగర పోలీసు శాఖను ఓ కుదుపు కుదిపి వేసింది.

నమస్తే ఎఫెక్ట్

కానిస్టేబుళ్లు కాదు.. 'కామ'స్టేబుళ్లు

మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇంజినీర్స్ కాలనీలో ఉన్న రెయిన్ ఫ్యామిలీ సెలూన్ స్పాలో క్రాస్ మసాజ్‌తో పాటు వ్యభిచార గృహం గత కొంత కాలంగా గుట్టుగా సాగుతోంది. ఈ వ్యభిచార గృహానికి మధురానగర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు నామోదర్, నాగరాజు, సతీశ్, హోంగార్డు రాజు తరచూ వెళ్తూ.. అక్కడున్న యువతులతో తమ కామ కోరికలను తీర్చుకున్నారు. అంతటితో ఆగకుండా.. ఆ వ్యభిచార గృహం నుంచి ప్రతి నెలా కానిస్టేబుళ్లు నామోదర్, నాగరాజు, సతీశ్, హోంగార్డు రాజు మామూళ్లు కూడా వసూలు చేశారని పోలీసుల విచారణలో వ్యభిచార గృహ నిర్వాహకులు బాలరాజు, రజిత వెల్లడించారు.

రక్షక భటులా.. రాక్షస భటులా..

పొందు కోసం పరితపించిన పోలీసులు

రక్షకభటులే రాక్షసభటుల్లా మారారని.. లంచాలతో పాటు అందమైన యువతుల పొందు కోసం పరితపించారని.. అంతటితో ఆగకుండా కేసులు పెడుతామంటూ బెదిరింపులకు గురిచేసి తమ వద్ద నుంచి మామూళ్లు కూడా వసూలు చేశారని నిందితులు వాపోయారు. చెప్పుకోలేని రీతిలో యువతులతో ప్రకృతికి విరుద్ధంగా తమ కామ కోరికలను ఆ ఖాకీల్లో ఒకరైన కానిస్టేబుల్ నామోదర్ దారుణంగా హింసించి తీర్చుకునేవాడని.. ఆట వస్తువుల్లా ఆడుకున్నారని దర్యాప్తులో నిందితులు వెల్లడించారు.

ఆ పోలీసుల పాపం పండింది..

పైసలు దండుకుని పాపిష్టి పనులు చేసిన ఆ పోలీసుల పాపం పండింది. ఈ నెల 23వ తేదీన ఈ స్పా సెంటర్‌పై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించడానికి 20 నిమిషాల ముందు.. మధురానగర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన గస్తీ పోలీసులు అక్కడికి వచ్చి.. తిరిగి వెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. వారు అక్కడికి ఎందుకు వచ్చి వెళ్లారనే అంశంపై ఆరా తీయడంతో ఈ కానిస్టేబుళ్ల బాగోతం బయటపడింది. దీనిపై శాఖాపరంగా విచారణ నిర్వహించగా.. కానిస్టేబుళ్లు, హోంగార్డుపై వచ్చిన ఆరోపణలన్నీ నిజమేనని తేలింది.

మధురానగర్‌లోని హైడ్రా కమిషనర్ ఏవీ. రంగనాథ్ ఇంటి ముందు ఉన్న సెంట్రీ బాక్స్.. అతడి ఆదేశాలతో తొలగించిన సిబ్బంది

అదనపు భద్రతేమీ లేదు

ఇంటి ముందున్న పోలీసు సెంట్రీ బాక్సు తొలగింపు

హైడ్రా కమిషనర్ ఏవీ. రంగనాథ్ స్పష్టీకరణ

వెంగళరావునగర్, ఆగస్టు 27 : తనకు అదనపు పోలీసు భద్రతేం లేదు.. అని హైడ్రా కమిషనర్ ఏవీ. రంగనాథ్ స్పష్టం చేశారు. హైడ్రా కమిషనర్‌కు అదనపు భద్రత కల్పించారనే వార్తలు సోషల్ మీడియాలో రావడంతో మధురానగర్‌లోని నివాసం వద్ద మంగళవారం ఆయనను మీడియా ప్రతినిధులు కలిసి అడిగారు. దీంతో ఆయన.. తనకు అదనపు భద్రతేమీ లేదని తేల్చి చెప్పారు. ఇంటి ముందున్న పోలీసు సెంట్రీ బాక్స్‌ను తొలగించాలంటూ సిబ్బందిని ఆదేశించి.. కారెక్కి వెళ్లిపోయారు. గ్రేటర్‌లోని చెరువులు, కుంటలు, నాలాల్లోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలు సాగిస్తున్న ఈ తరుణంలో తన ఇంటి ముందున్న పోలీసు సెంట్రీ బాక్సును తీసేయించడం గమనార్హం.

చిన్నారి కిడ్నాప్.. మహిళ అరెస్టు

కాచిగూడ, ఆగస్టు 27: పాత కక్షలతో ఓ మహిళ చిన్నారిని కిడ్నాప్ చేసింది. ఈ కేసును కాచిగూడ పోలీసులు కొన్ని గంటల్లోనే ఛేదించారు. మంగళవారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బి.బాలస్వామి, ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య, కాచిగూడ డివిజన్ ఏసీపీ వి.రఘు వివరాలను వెల్లడించారు. కామారెడ్డికి చెందిన తిరుపతి భార్య దాసరి మంజుల (29) భిక్షాటన చేస్తున్నది. ఇదిలా ఉండగా.. లచ్చ, మమత దంపతుల ఏడాదిన్నర చిన్నారి శ్రీలక్ష్మి సోమవారం అర్ధరాత్రి అమ్మమ్మ పార్వతమ్మతో కలిసి కాచిగూడ రైల్వేస్టేషన్ బస్టాప్‌లో పడుకున్నారు. గతంలో జరిగిన పాత కక్షలను దృష్టిలో ఉంచుకుని మంజుల, ఆమె మరిది మున్నా కలిసి సోమవారం అర్ధరాత్రి చిన్నారి శ్రీలక్ష్మిని కిడ్నాప్ చేశారు. సోమవారం రాత్రి 2 గంటల సమయంలో పార్వతమ్మ కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో నిందితులు డబీర్‌పురా రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్నట్లు ఆచూకీ కనుగొన్నారు. మంగళవారం ఉదయం చాకచక్యంగా వారిని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దాసరి మంజులను మంగళవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మరో నిందితుడు మున్నా పరారీలో ఉన్నాడు. సమావేశంలో కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, అంబర్‌పేట డీఐ మల్లేశ్వరీ, ఎస్సై జి.సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

చిన్నారిని అమ్మమ్మకు అప్పగిస్తున్న డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఏసీపీ రఘు, సీఐ, ఎస్సై

ఆలయ నిర్వహణ వివాదం.. వ్యక్తి బలి

తాగిన మైకంలో అన్నపై తమ్ముడు దాడి

గొడ్డలితో నరికి హత్య

అడ్డువచ్చిన పెద్దమ్మపై దాడి.. పరిస్థితి విషమం

బాలానగర్, ఆగస్టు 27 : ఆలయ నిర్వహణలో తలెత్తిన వివాదం, తాగిన మైకంలో అన్న కుమారుడిని తమ్ముడి కుమారుడు రాడ్‌తో కొట్టి, గొడ్డలితో నరికి హత్య చేశాడు. అడ్డు వచ్చిన పెద్దమ్మపై (మృతుడి తల్లి) కూడా దాడి చేయడంతో.. గాయాలకు గురైన ఆమెను సికింద్రాబాద్‌లోని కిమ్స్ దవాఖానలో చేర్పించగా ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నది. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగానే ఉన్నదని సమాచారం. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ కె.నవీన్‌కుమార్ కథనం ప్రకారం.. బాలానగర్ డి.సంజీవయ్య కాలనీకి చెందిన ఏరుపుల రాజమల్లయ్య, మనోహర్ అన్నదమ్ములు. రాజమల్లయ్యకు భార్య సావిత్రి (65), ఇద్దరు కుమారులు సాయి, ముఖేంధర్ (42) ఉన్నారు. ముఖేంధర్‌కు భార్యా, ఇద్దరు కుమారులున్నారు. ముఖేంధర్ వాటర్ ప్యూరీఫైర్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. మనోహర్‌కు నలుగురు కుమారులు వెంకట్, మహేందర్, సూరి, మధు ఉన్నారు. మనోహర్ చిన్న కుమారుడు ఏరుపుల మధు (40) ఆటో నడుపుతున్నాడు. ఇదిలా ఉండగా.. రాజమల్లయ్య, మనోహర్ కుటుంబాల మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం రాజమల్లయ్య చిన్న కుమారుడు ముఖేంధర్ ఇంటి వద్ద ఉండగా.. మనోహర్ చిన్న కుమారుడు మధు పాత కక్షలను మనసులో పెట్టుకొని తాగిన మైకంలో రాడ్‌తో దాడి చేసి, ఆ తర్వాత గొడ్డలితో తలపై నరికాడు. దీంతో, ముఖేంధర్ తలకు తీవ్ర గాయాలై కిందపడిపోయాడు. వెంటనే అతడిని చికిత్స కోసం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా.. అక్కడి వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లుగా ధ్రువీకరించారు. కొడుకును గొడ్డలితో నరుకుతున్న సమయంలో అడ్డు వచ్చిన మృతుడి తల్లి సావిత్రిపై కూడా మధు దాడి చేయడంతో.. ఆమె తీవ్ర గాయాలతో సికింద్రాబాద్‌లోని కిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నది. ముఖేంధర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా.. మధుపై గతంలో బాలానగర్ పీఎస్ పరిధిలో పలు కేసులు ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

ముఖేంధర్ (ఫైల్)

ఫోన్ల ట్యాపింగ్ కేసులో తిరుపతన్నకు బెయిల్ పిటిషన్ దాఖలు

నాంపల్లి కోర్టులు, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ): అదనపు ఎస్పీ భుజంగరావుకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన 1వ అదనపు జిల్లా కోర్టులోనే ఎస్పీ తిరుపతన్నకు కూడా బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి మంగళవారం సమయం కోరగా.. 4వ తేదీకి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వంద రోజులు పూర్తయ్యాయని, విచారణ పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారన్నారు. విచారణ పేరుతో బెయిల్ మంజూరును అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. ఆరోగ్యం.. చికిత్స అనంతరం 3వ తేదీన భుజంగరావు కోర్టు ఎదుట హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఉత్తర్వుల ప్రకారం కోర్టుకు హాజరు కావాలనే ఉద్దేశంతో ఆస్పత్రిలో గుండె సంబంధిత శస్త్ర చికిత్సలు చేయించుకుంటున్నారు.

రుణమాఫీ చేయాలని ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

కలెక్టరేట్ ఎదుట సీపీఐ ధర్నా

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 27: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు బాలమల్లేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.2 లక్షల కంటే ఎక్కువ తీసుకున్న అప్పును పరిగణలోకి తీసుకోకుండా వెంటనే రూ. 2 లక్షలు రుణమాఫీ చేయాలని, ధరణిలో వాస్తవంగా వ్యవసాయం చేస్తున్న రైతుల భూములను నమోదు చేయకుండా ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని విమర్శించారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికతో అసభ్య ప్రవర్తన నిందితుడి అరెస్ట్.. పోక్సో కేసు నమోదు

కార్వాన్, ఆగస్టు 27: బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడిని కుల్సుంపురా పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. జియాగూడలోని సాయిదుర్గా నగర్‌కు చెందిన ఓ మహిళ తన కూతురి (12)తో కలిసి జీవిస్తుంది. మంగళవారం ఉదయం బాలిక తన ఇంటికి సమీపంలోని ఓ స్టేషనరి దుకాణానికి వెళ్లింది. ఆ సమయంలో దుకాణం యజమాని లేరు. ఇదిలా ఉండగా.. గుడిమల్కాపూర్‌కు చెందిన సయ్యద్ సాజిద్(55) స్టేషనరి సరఫరా చేస్తుంటాడు. దుకాణం వద్దకు వచ్చిన సాజిద్ అక్కడున్న బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అతడి వెకిలి చేష్టలకు భయభ్రాంతులకు గురైన బాధిత బాలిక ఇంటికి పరుగులు తీసింది. విషయాన్ని తన తల్లితో చెప్పింది. బాలిక తల్లి, ఇరుగు పొరుగు అక్కడికి చేరుకొని బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సయ్యద్ సాజిద్‌కు దేహశుద్ధి చేసి కుల్సుంపురా పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ కె.సునీల్ తెలిపారు.

హత్య కేసులో యావజ్జీవ శిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ): భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదం సద్దుమనగడానికి ప్రయత్నించిన మామపై దాడిచేసి హత్య చేసిన అల్లుడి సోదరుడికి యావజ్జీవ శిక్ష, రూ.ఏడువేల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా పదో అదనపు జిల్లా న్యాయమూర్తి జయలక్ష్మి తీర్పునిచ్చారు. అదనపు పీపీ కంచర్ల జ్యోతిరెడ్డి కథనం ప్రకారం.. శంకర్‌పల్లి మండలం కాకర్లగుట్ట తండా గ్రామానికి చెందిన పత్లావత్ గోపాల్ తన కూతురు ముత్యాలు వివాహం అదే తండాకు చెందిన రాజుతో జరిపించాడు. కొన్నాళ్ల తరువాత ఇరువురు మధ్య చిన్న చిన్న తగాదాలు మొదలయ్యాయి. 2013, అక్టోబర్15న భార్యాభర్తలు గొడవపడగా.. వారిని సముదాయించడానికి వెళ్లిన గోపాల్‌పై రాజు అన్న అయిన వర్త్య కాల్య తన కుటుంబ సభ్యులతో కలిసి ఐరన్ పైప్‌తో దాడి చేయగా.. తీవ్ర గాయాలతో మృతి చెందాడు. మృతుడి కుమారుడు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మోకిల్లా పోలీసులు దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం ప్రథమ ముద్దాయికి శిక్ష విధిస్తూ.. మిగితా నిందితులపై నేరనిరూపణ కాకపోవడంతో వారిపై కేసు కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

ఆటోలో మరిచిన బ్యాగ్‌ను..

అప్పగించిన పోలీసులు

కర్ణాటక రాష్ట్రం యాద్గిర్‌కు చెందిన సయ్యద్ బహ ఉద్దీన్ మంగళవారం సాయంత్రం తన బ్యాగ్‌ను ఆటోలో మరిచిపోయాడు. అందులో కొన్ని ఎలక్ట్రిక్ వస్తువులతో పాటు రూ.15 వేల నగదు ఉన్నదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన హబీబ్‌నగర్ పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించారు. అందులో ఉన్న బ్యాగ్‌ను స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు. - మెహిదీపట్నం, ఆగస్టు 27

పని మనిషిలా చేరి..

ఆభరణాలతో ఉడాయించిన మహిళ

అరెస్టు చేసిన నారాయణగూడ పోలీసులు

హిమాయత్‌నగర్, ఆగస్టు 27: పని మనిషిలా చేరి.. బంగారు ఆభరణాలతో ఉడాయించిన ఓ మహిళను నారాయణగూడ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. మంగళవారం పీఎస్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్సై వెంకటేశ్‌తో కలిసి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కేసు వివరాలను వెల్లడించారు. నారాయణగూడలో నివాసముండే విపిన్ ఇంట్లో పని మనిషిగా కాచిగూడకు చెందిన ఇందిరా (42) నెల రోజుల కిందట చేరింది. విపిన్ తన అమ్మమ్మకు సంబంధించిన ఐదు తులాల మంగళ సూత్రం, నల్ల బీడ్స్ చైన్ 2.5 తులాలు, ఇయర్ రింగ్స్ ఒక తులం ఆభరణాలను బీరువాలో దాచి పెట్టాడు. నమ్మకంగా పని చేస్తున్నట్లు ఇందిరా నటిస్తూ.. ఇంటి యజమాని కళ్లుగప్పి అప్పుడప్పుడు నగదు దొంగిలించింది. అంతేకాకుండా.. ఆ ఇంట్లోని బీరువాలో ఉన్న బంగారు నగలపై ఆమె కన్ను పడింది. యజమాని లేని సమయంలో ఎనిమిదిన్నర తులాల బంగారు ఆభరణాలను దొంగిలించి, ఆ రోజు నుంచి పనికి రావడం మానేసింది. బీరువాలో దాచిన ఆభరణాలను చూడగా కనిపించక పోవడంతో బాధితుడు విపిన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన క్రైం పోలీసులు అనుమానితురాలైన ఇందిరాను అదుపులోకి తీసుకుని విచారించగా.. చేసిన నేరాన్ని ఒప్పుకుంది. ఆభరణాల్లోని మూడు తులాలు చిక్కడపల్లిలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టింది. ఆమె నుంచి ఐదున్నర తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు. డీఎస్సై వెంకటేశ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిందితురాలు నుంచి స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

OLD AGE HOME

★ వృద్ధులు, Rtd. ఎంప్లాయిస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL–కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★ కలీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★ షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★ ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

★ Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567. NT-336704

HMDA PLOTS

★ ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్–9848028322. NT-336701

LAND FOR SALE

★ ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్‌హౌసెస్ & రిసార్ట్స్ విల్లాలు కట్టుటకు అమ్మబడును. 9500108888. NT-326226

FARM HOUSE FOR SALE

★ DTCP RERA Approved Layoutలో కస్టమర్ ఇండివిడ్యుయల్ ఫామ్‌హౌస్ 65 లాక్స్ మాత్రమే. Tinny హౌస్, స్విమ్మింగ్‌పూల్, మంత్లీ రెంటల్: 25,000rs. 6304274859. NT-339543

WANTED

jobs Apply Now!

★ స్త్రీ/ప